## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



తొలి సమయం, కామేపల్లి; మార్చి, 08.

కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్తి లింగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడదు అని, వారి కొడుకులకు, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రుకి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రమాదేవి గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు సత్తి లింగయ్య, సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం ఉబ్బని రాములు చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ, బాస్, శివుడు,గుగులోతు కిషన్ కానబోయిన బిక్షం బాధావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, ఓరుగంటి యుగంధర్ ఒట్టే బాబు ఒట్టే కోటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### విద్య ద్వారా మాత్రమే మహిళాభివృద్ధి

### టిపిటిఎఫ్ మహిళా చైతన్య సదస్సులో

### డాక్టర్ శ్రీదేవి

తొలి సమయం, ఇల్లందు;మార్చి, 08

మహిళలు విద్య ద్వారా మాత్రమే అభివృద్ధిలోకి వస్తారని,అన్ని రంగాలలో రాణించగలరని,చదువుకున్న మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్.నీలిమ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మహిళా చైతన్య సదస్సులో ప్రధాన వక్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను,అరాచకాలను అందరూ ముక్తకంఠంతో ఖండించాలని,వ్యతిరేకించాలని,మహిళా హక్కుల కోసం ఏర్పాటు చేసినటువంటి చట్టాలన్నింటినీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని, మహిళలపై అకృత్యాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని,యువత పెడదారిన పడకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహిళా సాధికారత,మహిళల హక్కుల కొరకు నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్నదని,మహిళలు స్వయం నిర్ణయాధికారం తీసుకునే అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే అభివృద్ధి చెందినట్లుగా భావించాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల



పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే క్లియర్ చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్సి,పెండింగ్ డీఏలు విడుదల చేయాలని అన్నారు.అనంతరం మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్, జె.రాంబాబు,జిల్లా కార్యదర్శులు జి.భాగ్యారావు,డి.ఉమాదేవి టిపిటిఎఫ్ పూర్వ కార్యదర్శి ఎస్.పూర్ణచంద్రరావు,పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ సిహెచ్.రమేష్,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.వెంకట్రావు,పి.సర్వేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్స్ డి.ఈశ్వర్, ఎస్కే.నాగుల్ మీరా, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి.రవి,మండల కమిటీ నాయకులు డి.బి.కే పూర్ణిమ, గుమ్మడి కవిత,ఉమారాణి, రాధా,కల్పన, మంజుల, జ్యోతి,నాగమణి, ఉమాదేవి,షర్మిల, పుష్ప,విజయ, కనకదుర్గ, జ్యోతి, కళావతి ,లక్ష్మి, సరోజిని, విజయలక్ష్మి, వినోద,పుష్ప పాల్గొన్నారు.



## కురవి పోలీస్ స్టేషన్‌లో వెల్లివిరిసిన మహిళా దినోత్సవ సంబురాలు



తొలి సమయం మహబూబాబాద్ మర్చి 8:

జిల్లా కురవి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురం వెల్లి విరిసింది మహిళా సిబ్బందికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు జి. అనిత, ఈ. సుధారాణి, టీ. శ్రీవాణి, సి హెచ్. పుష్పలతలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధుల్లోనూ అంకితభావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా పోలీసులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ గండ్రాతి సతీష్ మాట్లాడుతూ, మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సమాజంలోని ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల శ్రమ, ధైర్యం, సేవాస్ఫూర్తి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు కొండల్ రావు, శ్రీనివాస్, ఉపేందర్తో పాటు పోలీస్ కానిస్టేబుళ్లు హరిబాబు, వీరాస్వామి, సమ్మయ్య, బద్రు తదితరులు పాల్గొన్నారు. మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం పోలీస్ స్టేషన్‌లో సానుకూల వాతావరణాన్ని సృష్టించి, మహిళా సిబ్బందికి మరింత ఉత్సాహం నింపినట్టు పాల్గొన్న వారు తెలిపారు.

# రామాలయంలో హుండీ దొంగతనం కేసు ఛేదన

### నిందితుడి అరెస్ట్ సీఐ

### గట్ల మహేందర్ రెడ్డి వెల్లడి

మహబూబాబాద్, మార్చి 08:

మహబూబాబాద్ పట్టణంలోని రామాలయంలో జరిగిన హుండీ దొంగతనం కేసును టౌన్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే, 2026 జనవరి నెలలో మహబూబాబాద్ పట్టణంలోని రామాలయంలో హుండీ నుంచి నగదు దొంగతనం జరిగిన ఘటనపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అల్లి కార్తీక్ (21), తండ్రి సైదులు, అయ్యగారిపల్లి గ్రామం, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా నివాసి, ప్రస్తుతం మహబూబాబాద్‌లోని ఆర్తి గార్డెన్ ప్రాంతంలో నివసిస్తున్న వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి దొంగిలించిన రూ.4,200లో మిగిలి ఉన్న రూ.2,000 నగదును పోలీసులు



స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎంపీ వద్దిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన కిరణ్







తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 8 :

బీఆర్ఎస్ యువ నాయకులు మిట్టపల్లి కిరణ్ ఆదివారం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితి, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం చేస్తున్న కృషిని వివరించారు. కిరణ్ ను అభినందించిన వద్దిరాజు కొత్తగూడెంలో బిఆర్ఎస్ పటిష్టతపై సంస్థాగత కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. ఎంపీ వద్దిరాజు ను కలిసిన వారిలో నాయకులు అఖిల్, జాఫర్, చారి, రకీబ్, ఉమాశంకర్, సాయి, కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డిఎస్పీ ఆదినారాయణ

### ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం సేవలు అభినందనీయం



తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 8

ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ కోరారు. కొత్తగూడెంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షా శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఎస్పీ ఆదినారాయణ, 3 టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి సంఘ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఏర్పాటు చేసే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కాగా ఆదివారం నిర్వహించిన శిబిరంలో 280 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 98 మందికి మోతీ బిందు (క్యాటరాక్ట్) ఉన్నట్లు గుర్తించి వారికి కంటి ఆపరేషన్





కోసం ఆసుపత్రికి పంపించారు. సంఘ సభ్యులు మాట్లాడుతు ఇంత పెద్ద కార్యక్రమం విజయవంతం అవడంలో కీలకపాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో కూడ ఇలానే కంటి వైద్య శిబిరాలతో పాటు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖ రాజశేఖర్, గునిగంటి హేమచందర్, నమ్మి జగదీష్, సుంకు కనకరాజు, పెద్దిరెడ్డి గోపి, టిఆర్ఎస్ సురేష్, దామర కరుణాకర్, అతులూరి అరుణ్, ఠాకూర్ నారాయణ్ సింగ్, సుదర్శన్ వనమాల, లోకాలబోయిన రమేష్, పులికంటి సుధాకర్, కపిల్ రాజు, కోరి జగదీష్, శ్రీరాముల శివకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాసుల కక్కుర్తితో నాణ్యత లేని రోడ్ పై అధికారులు స్పందించాలి



తొలి సమయం, మహబూబాబాద్ /బయ్యారం మార్చి 8:

నిండా ఒక సంవత్సరం కాలం నిండని నాణ్యత లేని రోడ్ నిర్మాణం పై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, బయ్యారం మండల కేంద్రంలోని ప్రజల్లో ఆరోపణలు వినపడుతున్నాయి.. వివరాల్లోకి వెళితే... బయ్యారం మండల కేంద్రంలోని జగ్గు తండా వార్డుకు సమీపంలో కేజీబీవీ హాస్టల్, కాక తీయ కాలనీ నుండి పెత్తాళ్ళ గడ్డ గ్రామం వరకు ఐటీడీఏ ఆధ్వర్యంలో రోడ్డు శాంక్షన్ అయ్యింది.. మధ్యలో బయ్యారం హైవేకు ఇరువైపులా ఈ రోడ్డు కనెక్ట్ అవుతుంది. ఈ కనెక్ట్ అయ్యే ప్రారంభంలో రోడ్డు తాకిడికి గురై కొత్త రోడ్డు అనే ఆనవాళ్లు లేకుండా పోవడం వలన ప్రజలు విస్తు పోతున్నారు, రోడ్డుకు ఇరువైపులా మట్టితో రోడ్డు అంచును పూడ్చివేసిన విధానం, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనంగా నిలుస్తోంది.. రోడ్డుకు ఇరువైపులా గడ్డి మొలిచినప్పుడు పశువులు మేస్తున్న సమయంలో మట్టి కూడా పెచ్చులు ఊసిపోయి రోడ్ నాణ్యతను బహిర్గతం చేస్తూ ఉందని, కాంట్రాక్టర్ గడ్డి మందును స్ప్రే చేసినట్లు టాక్ నడుస్తోంది రోడ్డు అక్కడక్కడ తాకిడి ఎక్కువగా ఉన్న ఏరియాలో పూర్తిస్థాయిలో పెచ్చులు ఊడిపోయి శిధిలమవుతున్న దృశ్యాలు కనబడుతున్నాయి.. అయితే ఈ వర్షాకాలంలో భారీ వర్షాలకు ఈ రోడ్డు పూర్తిస్థాయిలో విధ్వంసానికి గురికావచ్చునని అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి అని ఆరోపణలు విన పడుతున్నాయి కనుక ఐటీడీఏ మరియు జిల్లా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు



# మహిళా శక్తికి ప్రకృతి వందనం

### రామవరం హెల్త్ సెంటర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం

తొలిసమయం, కొత్తగూడెం మార్చి 8:

సృష్టికి మూలం మహిళ.. ఆ సృష్టిని కాపాడేది ప్రకృతి. ఈ రెండింటికీ విడదీయలేని అనుబంధం ఉందని చాటిచెప్పారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించి, సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని అందించారు.వైద్య సేవలు అందించడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో తాము ఎప్పుడూ ముందుంటామని ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరూపించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికురాలు, మెడికల్ శంకరమ్మ (నర్సింగ్ ఆఫీసర్) స్వయంగా పాల్గొని మొక్కలు నాటారు. ఏఎన్ఎం రాజేశ్వరి, వాచ్‌మెన్ సుదర్శన్ మరియు ఇతర సిబ్బంది ఈ హరిత యజ్ఞంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ శంకరమ్మ మాట్లాడుతూ.. ఒక మహిళ తన కుటుంబాన్ని ఏ విధంగా సంరక్షిస్తుందో, అదే విధంగా ప్రకృతిని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మొక్కలు నాటడం అంటే కేవలం గుంత తీసి మొక్క పెట్టడం కాదు.. ఒక జీవానికి ప్రాణం పోయడం. పచ్చని చెట్లు ఉన్న చోట



ఆరోగ్యకరమైన గాలి, ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. అది రోగుల త్వరగా కోలుకోవడానికి కూడా దోహదపడుతుంది, అని ఆమె పేర్కొన్నారు.మహిళా దినోత్సవం రోజున ఆడంబరాలకు పోకుండా, సమాజానికి మేలు చేసేలా పర్యావరణ హితమైన కార్యక్రమాన్ని చేపట్టిన రామవరం హెల్త్ సెంటర్ సిబ్బందిని స్థానికులు మరియు ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు. ప్రతి మహిళా తన జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.మహిళలు తలచుకుంటే అసాధ్యమైనది ఏదీ లేదని, వారు గృహిణిగా, వృత్తి నిపుణులుగా రాణిస్తూనే.. పర్యావరణ పరిరక్షకులుగా కూడా సమాజ గమనాన్ని మార్చగలరని ఈ కార్యక్రమం నిరూపించింది.

## మహిళా దినోత్సవ సంబురాలు



తొలి సమయం మహబూబాబాద్ మర్చి 8:

జిల్లా కురవి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబురం వెల్లి విరిసింది మహిళా సిబ్బందికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు జి. అనిత, ఈ. సుధారాణి, టీ. శ్రీవాణి, సి హెచ్. పుష్పలతలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధుల్లోనూ అంకితభావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా పోలీసులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ గండ్రాతి సతీష్ మాట్లాడుతూ, మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సమాజంలోని ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల శ్రమ, ధైర్యం, సేవాస్ఫూర్తి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు కొండల్ రావు, శ్రీనివాస్, ఉపేందర్తో పాటు పోలీస్ కానిస్టేబుళ్లు హరిబాబు, వీరాస్వామి, సమ్మయ్య, బద్రు తదితరులు పాల్గొన్నారు. మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం పోలీస్ స్టేషన్‌లో సానుకూల వాతావరణాన్ని సృష్టించి, మహిళా సిబ్బందికి మరింత ఉత్సాహం నింపినట్టు పాల్గొన్న వారు తెలిపారు.